18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

గురువారం | 31 అక్టోబర్ 2024 | పేజీలు 8


## అమ్ముదామంటే అడవి... కొందామంటే కొరవి..

నిన్న మిల మిల.. నేడు విలవిల... భారీగా పతనమైన పూల ధరలు

పూల రైతుల ఆశలు ఆవిరి.. బహిరంగ మార్కెట్లో కిలో రూ.100లు

పూల ధరలతో బెంబేలెత్తుతున్న ప్రజలు... ఉసూరుమంటూ వెనుదిరిగిన పూల రైతులు



వివరాలు 5లో















## జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జెసి**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** ప్రజలందరి జీవితాలలో ఈ దీపావళి పండుగ వెలుగులు నింపాలని, ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్.పి ఎల్.సుబ్బ రాయుడు, జే.సి. శుభం బన్సల్ తదితరులు బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చెడుపై మంచి యొక్క విజయానికి ప్రతీతి అని, చీకట్లు పారద్రోలి వెలుగులు నింపే పండుగ అని, ప్రజలందరూ సహృద్భావ వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా, భగవంతుని ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, వారికి అంతా మంచే జరగాలని ఆకాంక్షిస్తున్నామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మొనపాలెంలో పొలం పిలుస్తుంది

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమంను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని వాకాడు వ్యవసాయ శాఖ అధికారిణి దీప కోరారు. బుధవారం మండలంలోని మొనపాలెం, నలగామాల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. శాఖ అధికారిణి దీప మాట్లాడుతూ విత్తన శుద్ధి వలన కలుగు ప్రయోజనాలు, సీజన్లో నారు మడి, బీజామృతంతో విత్తన శుద్ధి, ఎరువుల వలన కలుగు ప్రయోజనాలు తోపాటు వివరించారు. ఈ కార్యక్రమంలో పూడియదొరువు ఉపసర్పంచి వెంకటరత్నం, నాయకులు, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.




## విజయం విద్యాసంస్థలలో ముందస్తు దీపావళి సంబరాలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక మిట్టూరు నందు గల విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల క్యాంపస్ నందు ముందస్తు దీపావళి వేడుకలను విజయం విద్యాసంస్థల అధినేత తేజం మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి విజయానికి ప్రతీకఇక ఏ దీపావళి పండుగ అని, నేటితరం విద్యార్థులు, యువత మన సంస్కృతిని మరచిపోకుండా ఉండటానికి పండుగలను, సంప్రదాయాలను తెలియజేయడంలో భాగంగా ముందస్తు దీపావళిని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల డైరెక్టర్ శైలజా మూర్తి, అధ్యాపకులు విద్యార్థులు దళితులు పాల్గొన్నారు.



## నవంబర్ 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నవంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ది దారుల ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది ద్వారా నవంబర్ 1 వ తేదీన పెన్షన్ లు పంపిణీ చేయడం జరుగు తుందని,జిల్లాలో 2,68,820 మందికి సుమారు రూ.113.43 కోట్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1 వ తేదీ శుక్రవారం ఉ.6 గంటల నుండి లబ్ది దారుల ఇంటి వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చి పంపిణీ చేస్తారని, నవంబరు ఒకటవ తేదీ ఇంట్ల వద్ద అందుబాటులో లేని వారికి రెండవ తేదీ మాత్రమే పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. 2వ తేదీన తప్పక అందుబాటులో ఉండి పెన్షన్ తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## దేశ ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితం అవుతాము

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో జాతీయసమైక్యత దినోత్సవంలో భాగంగా బుధవారం ప్రతిజ్ఞ, యూనిటీ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క దార్శనికత, చర్యల వల్ల భారతదేశ ఏకీకరణ సాధ్యమైందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులు అందరి చేత ఐక్యమత్యం, సమగ్రత, భద్రతను కాపాడ్డానికి స్వయంగా అంకితం అవుతానని జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ లత, డాక్టర్ సుబ్బారావు, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.




## నవంబర్ 1న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నవంబర్ నెల భరోసా సామాజిక భద్రత పెన్షన్‌లు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్‌ల పంపిణీ లో భాగంగా జిల్లాలో 2,65,488 మందికి సుమారు రూ.112.37 కోట్లు పంపిణీ నవంబర్ 1న చేయనున్నట్లు తెలుపుతూ, వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనికలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు, డప్పు కళాకారులకు రూ.3,000ల నుండి రూ.4,000వరకు పెంచడమైనది. అలాగే వికలాంగుల పెన్షన్‌లు రూ.3,000ల నుండి రూ.6,000వరకు పెంచడమైనది. పెన్షన్‌లు రూ.5,000ల నుండి రూ.10,000వరకు పెంచడమైనది. ఇందులో శాశ్వత వికలాంగులకు రూ.5,000ల నుండి రూ.15,000 వరకు పెంచడమైనది. సదరు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను నవంబర్ 1 వ తేదీన ఉదయం.6 గం.ల నుండే లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి సచివాలయం సిబ్బంది పంపిణీ చేస్తారని, నవంబర్ 1న మరియు 2వ తేదీలలో మాత్రమే పంపిణీ చేస్తారని తెలిపారు. కావున పెన్షన్ లబ్ధిదారులు అందరూ నవంబర్ 1 వ తేదీననే తమ ఇంటి వద్ద అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని , బయట గ్రామాలకు వెళ్ళినవారు కూడా 1 వ తేదీన గ్రామాలలో వుండి పెన్షన్ తీసుకొనవలెనని కోరారు. ఏదేని కారణం చేతనైన 1వ తేదీన తీసుకోలేని వారు 2 వ తేదీన తప్పక అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరారు. పెన్షన్ లబ్ధిదారులు ఎవ్వరు కూడా సచివాలయ కార్యాలయానికి పెన్షన్ కొరకు రావలసిన అవసరం లేదని తిరుపతి జిల్లా కలెక్టర్ తెలిపారు.





## మద్యం షాపులో తప్పనిసరిగా సీసీ కెమెరాలు పెట్టాలి

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వాకాడు, కోట, చిట్టమూరు మండలాల్లో వున్న15 మద్యం షాపులలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు పెట్టాలని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ మద్యం షాపు లైసెన్స్ దారులకు సూచించారు. బుధవారం వాకాడు ఎక్సైజ్ స్టేషన్లో మద్యం షాపు లైసెన్స్ దారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల మేరకు సీఐ ప్రసాద్ తెలియజేస్తూ మద్యం షాపులో ఎమ్మార్పీ రేట్లకే మద్యం అమ్మాలని, మద్యం షాపుల ఎదుట ఎమ్మార్పీ రేట్లు బోర్డు పెట్టాలని సూచించారు, బెల్ట్ షాపులో ఎవరు పెట్టరాదని, అదేవిధంగా నాన్ డ్యూటీ మద్యం ఐడి లిక్కర్ గ్రామాలకు రాకుండా నిఘా ఉంచాలన్నారు. మద్యం షాపుల్లో ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు టైమింగ్ ప్రకారం షాపులు తీయాలని తెలిపారు. మద్యం షాపు దారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా భారత ఐక్యత దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భారత ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మ దేశ గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వం అని, మనమంతా భారతీయులను కావడం మన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. కలసి ఉంటే కలదు సుఖం అన్న మాట నిరూపణకు ఇలాంటి కార్యక్రమాలు జరుపుతున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. యూనిట్ టు ఆఫీసర్ దివ్యవాణి మాట్లాడుతూ భారత ఐక్యతకు మనమంతా కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల చే ఐక్యత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో దాక్టర్లు సుజాతమ్మ, యూనియన్ ఇంచార్జ్ జ్యోతి, విద్యుల్లత, సునీత, వసుధ, కస్తూరి, శోభ, ధనలక్ష్మి, అన్నమ్మ , శ్యామల, ప్రవీణ, విద్యార్థినులు పాల్గొన్నారు.




## కోదండరామేశ్వరాలయంలో నోములు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి మండలం బోకసంపాలెం గ్రామంలో శ్రీ కామాక్షమ్మ సమేత శ్రీ కోదండరామేశ్వరి దేవాలయంలో కేదారి గౌరీ వ్రతం నోములు శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమగును. పరిసర గ్రామ ప్రజలు. గ్రామస్తులు నోములు నోచుకునే వాళ్లు ఎనిమిది గంటలకు వచ్చి గౌరీ వ్రతం జరుపుకోగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

# ముగిసిన నర్సింగ్ విద్యార్థుల సిపిఆర్ వర్క్ షాప్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని నర్సింగ్ కళాశాల విద్యార్థులకు చంద్రగిరి లోని రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్‌లో రెండు రోజులు పాటు జరిగిన సిపిఆర్ శిక్షణ పై వర్క్ షాపు బుధవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో అనుముల నుంచి వచ్చిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ తాము పనిచేస్తున్న గ్రామీణ ప్రాంతాలలో సిపిఆర్ చేసే పద్ధతిని వారికి నేర్పించి అత్యవసర సమయాలలో వారి ప్రాణాలు కాపాడడానికి తగిన విధంగా శిక్షణను ఇచ్చారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సిపిఆర్ గురించి సవివరంగా బోధన, ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించి సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.గంగా భవాని శ్రీవేంకటేశ్వర వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి మరియు వైస్ ప్రిన్సిపాల్ డా.సునీత, హైదరాబాద్ ఐసిఎంఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ లోని క్లినికల్ ఎపిడెమియాలజీ డివిజన్ విభాగాధిపతి సైంటిస్ట్ 'జి డా. జె.జె. బాబు గెద్దం, ఎం.ఆర్.హెచ్.ఆర్.యు. శాస్త్రవేత్తలు డా. యు.వి. ప్రసాద్, డా. జి. వెన్నెల సాహితిబీ స్విమ్స్ కార్డియాలజీ ప్రొఫెసర్ డా. వి.వనజాక్షమ్మ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి. చంద్రశేఖర్ మరియు స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం. సురేష్ కుమార్ వర్క్ షాప్ లో వర్సిటీ నర్సింగ్ కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం, ఆస్తి కోసం 11 ఏళ్ల బాలుడి హత్య

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వరగలి గ్రామంలో 11 ఏళ్ల లాసిక్ అనే బాలుడు ఉప్పుటేరులో ఈనెల 7వ తేదీన శవమై కనిపించిన వైనం అందరి తెలిసిన విషయమే కాగా, అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొన్న చిల్లకూరు పోలీసులు దర్యాప్తు చేపట్టి బాలుని మృతి హత్యగా నిర్ధారించడం జరిగింది. అక్రమ సంబంధానికి అడ్డుగా వున్నాడనే కారణంతోనే బాలుడిని కాలువలో వేసి చంపేసిన కాతారి అనిల్ అనే వ్యక్తి, సహకరించిన చరణ్‌లను అరెస్టు చేశారు. లాశిక్‌ను చంపేస్తే అక్రమసంబంధం సాఫీగా సాగుతుందని, లాసిక్ పేరు మీద ఉన్న ఆస్తి కూడా వస్తుందిని పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు.



## 9వ జాతీయ ఆయుర్వేద వారోత్సవాలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:**మండలంలోని మోమిడి గ్రామంలో 9వ జాతీయ ఆయుర్వేద వారోత్సవాలను, మోమిడి గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో మోమిడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ ఆయుర్వేద జాతీయ వారోత్సవాలను వివిధ పాఠశాలల నందు కూడా నిర్వహించడం జరిగింది. మంగళవారం మోమిడిలోని డిస్పెన్సరీలో ధన్వంతరి పూజ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఇందులో ఆయుర్వేద వైద్యులు కలపాటి శేఖర్, ఏ.ఎన్.ఎమ్ డి రిట, ఆఫీస్ సబార్డినేట్ హైమావతి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది అశోక్, నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 2023- 2024 సంవత్సరమునకు గాను చైర్మన్ అలీమ్ భాష కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం యూనిఫామ్, చెప్పులు, కొబ్బరి నూనెను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సిబ్బంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.





## తిరుపతి డిఆర్ఓగా నరసింహులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నూతన డిఆర్ఓగా జి. నరసింహులు బుదవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ని స్థానిక కలెక్టరేట్ నందు మర్యాద పూర్వకంగా కలిసారు.

## ముత్తుకూరు పంచాయతీలో భూముల రీ సర్వే

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం ముత్తుకూరు పంచాయతీ నందు భూముల రీ సర్వేకు సంబంధించి గ్రామ సభను టీడీపీ జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రూరల్ మండల తహశీల్దార్ లోకేశ్వరి హాజరై మాట్లాడుతూ గతంలో జరిగిన పాస్ పుస్తకాలలో పేర్లు మార్పు, భూమి విస్తీర్ణం, తగ్గిన పొలాలలను మళ్ళీ రీసర్వే చేసి నూతన పాస్ పుస్తకాలలో అనుసందానం చేస్తామన్నారు. అలాగే గ్రామసభలో దిగుమాస పల్లి పంచాయతీకి చెందిన కళావతి ఇళ్లు ఇటీవల కురిసిన అకాల వర్షానికి కూలిపోయింది. దీనితో ఆ బాధితురాలికి తహశీల్దార్ చేతుల మీదుగా చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, విఆర్ఓలు, మండల సర్వేయర్ మరియ పంచాయతీ సెక్రటరీ, గ్రామ కమిటీ అధ్యక్షులు లవీయా, చిట్టి నాయుడు, విఆర్‌కే ఏ కోదండం గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.





## కొబ్బరి చెట్టుపై పిడుగు.. తప్పిన ప్రాణాపాయం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం రాజుపల్లి గ్రామపంచాయతీ సోన్నేపల్లి గ్రామంలో బుధవారం మూడు గంటల సమయంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడినది. కొబ్బరి చెట్టు మీద పిడుగు పడటంతో ఎలాంటి ఆస్తి, నష్టం ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు.

## వెలుగు ఆఫీస్‌లో ఆయుధాల పూజ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని వెలుగు ఆఫీస్ లో బుధవారం ఆయుధాలు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, సంఘమిత్రాలు, డ్వాక్రాగ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



## శారీరిక ధృడత్వానికి చక్కటి వ్యాయామం క్రీడలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శారీరిక దృఢత్వానికి చక్కటి వ్యాయామం క్రీడాలని, ఇదే స్ఫూర్తితో క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ 68వ అండర్ 19 అంతర్ జిల్లాల బాలుర, బాలికల కుస్తీ ఛాంపియన్ షిప్ 2024-25 పోటీలు అక్టోబర్ 2 నుంచి 5 వరకు విజయవాడలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలో శ్రీపద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థినిలు కె.రెడ్డి జీవన గోల్డ్, ఇ.సౌమ్య గోల్డ్, ఆర్. లక్ష్మీ లావణ్య గోల్డ్, కె.సింధు సిల్వర్, డి.నేహశ్రీ బ్రాంజ్, ఎమ్.నీలవేణి బ్రాంజ్, ఎమ్.నిత్యశ్రీ పాల్గొని విజేతలుగా నిలిచి ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి కళాశాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలను అభినందించారు. ప్రాచీన కాలం నుండి భారతదేశంలో మల్లయుద్ధంగా ప్రసిద్ధి చెందినదని, భారతీయ ఇతిహాసమైన రామాయణంలో కూడా మల్లయుద్ధ ప్రస్తావన కనిపిస్తుందన్నారు. ముఖ్యంగా కుస్తీ పోటీలు శారీరకంగా దృఢంగా ఉండడానికి ఒక చక్కటి వ్యాయా మం అని, ఇదే స్ఫూర్తి ఉత్సాహంతో మన వారసత్వాన్ని కొనసాగించాలని, విద్యార్థినిలు మరెన్ని క్రీడల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ సాయి సమితిని అభినందించారు.



## టపాకాయలు వ్యాపారస్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### అగ్నిమాపక అధికారి నాగేశ్వర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో 13 టపాకాయలు దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. టపాకాయలు అంగళ్లను శ్రీకాళహస్తి అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు రెడ్డి పరిశీలించారు. టపాసులు దుకాణాలు నిర్వహించేవారు లైసెన్స్ ఉన్నవారు మాత్రమే నిబంధన మేరకే షాపులు ఏర్పాటు చేసుకోవాలని దుకాణదారులకు ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రభుత్వ ఇంటర్ కళాశాల ప్రాంగణం నందు 13 టపాసులు దుకాణాలకు అనుమతి నిచ్చామని ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించే విధంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా దుకాణదారులకు తెలియజేశామన్నారు. దుకాణాల సమీపంలో ఇసుక. నీరు, ఫైర్ ఎక్స్‌ట్రిమిషన్‌లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా పిల్లలు. పెద్దలు టపాసులు కాల్చే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకొని పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.



## అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలను ఎంపిక చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులు అధిక దిగుబడిని ఇచ్చే మేలైన వంగడాలను ఎంపిక చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జె మురళీకృష్ణ అన్నారు. మండలంలోని చవనాపల్లి గ్రామంలో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి మంగళ, బుధవారాలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి వారి యొక్క పంటల సాగు ఖర్చులను తగ్గించి అధిక ఆదాయం పొందేటటువంటి సాంకేతిక పద్ధతులను రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించి అక్కడికక్కడే రైతుల యొక్క సందేహాలను నివృత్తిని చేయడం జరుగుతుందన్నారు. రైతులు నానో యూరియా, నానో డిఏపి వంటి ఎరువులను వాడుకోవడం వలన సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చునని మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించి మంచి నాణ్యమైన దిగుబడిని పొందాలని రైతులకు సూచించారు. అనంతరం మల్బరీ తోటలను సందర్శించి రైతులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వెదురుకుప్పం వ్యవసాయాధికారి వనిత, పశువైద్యాధికారి, చవటగుంట వ్యవసాయ సహకార సంఘం సీఈఓ, సిరికల్చర్ అధికారి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గొడుగు సొంత సర్పంచ్ బాబు, తిరుమల పల్లి ఎంపీటీసీ తోకల మురళి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రతి పేదవాడికి సంపూర్ణ వైద్య సేవలు : డాక్టర్ రశ్మిత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో చింత గుంటూరు గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్తవ్యమని డాక్టర్ రశ్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వం యొక్క ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 97 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు అకాల వర్షంలో తడవకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత, యమునా, విజయ, కోకిల, సుజిత్, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు అందించకపోతే చర్యలు తప్పవ్

### దిశ చైర్మన్ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి







**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ ద్వారా మన జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమన్వయంతో అందేలా అధికారులు చిత్త శుద్ధితో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని దిశా కమిటీ చైర్ పర్సన్ తిరుపతి ఎంపీ మద్దిల గురు మూర్తి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు కో చైర్ పర్సన్, మెంబర్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం తిరుపతి ఎంపీ అధ్యక్షతన చిత్తూరు ఎంపీ కో చైర్ పర్సన్‌గా, జిల్లా కలెక్టర్ మెంబర్ సెక్రెటరీ -దిశ హెూదాలో నిర్వహించగా నెల్లూరు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎంపీ తిరుపతి చైర్ పర్సన్ – దిశ హెూదాలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది తొలి సమావేశం అని తెలిపారు. వచ్చే సారి నిర్వహించే సమావేశానికి లక్ష్య సాధనలో పురోగతి సాధించి సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో, హాజరు కావాల్సి ఉంటుందని గైర్హాజరైనచో నోటీసులు పంపి చర్యలు ఉంటాయని అన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలతో పోటీపడి పనిచేసి లక్ష్యసాధన దిశగా అధికారులు అప్రమత్తంగా పని చేసి జిల్లాను ముందంజలో నిలపాలని కోరారు. అధికారులు నిబద్ధతతో పని చేయాలని, నిష్పక్ష పాతంగా పని చేసి అర్హులైన వారికి అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అన్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందేలా చూడాలని, ఎవరైనా అడ్డుకుంటే పై స్థాయిలో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపీ చిత్తూరు కో చైర్‌పర్సన్ -దిశ హెూదాలో మాట్లాడుతూ కేంద్ర నుండి రాష్ట్రాల్లో సుమారు 54 పథకాలు అమలు అవుతున్నాయని, వీటి అమలు తీరు, పేద ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని సమీక్షించుకుని వాటిని సక్రమంగా వినియోగం కొరకు చర్యలు తీసుకునేందుకు ఈ సమావేశం ఉద్దేశ్యం అని తెలిపారు. కొన్నింటిలో పూర్తి కేంద్ర ప్రభుత్వ పథకాలు, మరి కొన్ని కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో అమలు అయ్యే పథకాలు ఉంటాయని, వాటిలో బిసి, ఎస్సి,ఎస్టీ, మైనారిటీ తదితర వర్గాల వారికి కేంద్రం నుండి రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి, పట్టణ వార్డు స్థాయి వరకు ప్రభుత్వ ఫలితాలు సక్రమంగా అందేలా అధికారుల పనితీరు ఉండాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ సభ్యకార్యదర్శి హెూదాలో మాట్లాడుతూ కేంద్రం నుండి అమలు అవుతున్న పథకాలను సమన్వయంతో అమలు కొరకు జిల్లాల్లో సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకునేలా కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలు మేరకు నిర్వహించు కుంటున్నామని, ప్రధాన మంత్రి ఈ అంశంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ఉంటారని అన్నారు. అర్హులైన పేదలకు, లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజా సంక్షేమ పథకాలను అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. తదుపరి సమావేశం వచ్చే సంవత్సరం జనవరి మూడవ వారం ఉంటుందని తెలిపారు. దిశ సమీక్షలో చైర్ పర్సన్, కో చైర్ పర్సన్ సమీక్షిస్తూ వ్యవసాయ శాఖ పెస్టిసైడ్ వాడకం, భూసార పరీక్షా కేంద్రం, సిసిఆర్సి కార్డులు క్రాప్ ఇన్సూరెన్స్ అంశాలపై అధికారులు వివరిస్తూ భూసార పరీక్షా కేంద్రం ఒకటే ఉందని ఇంకనూ అవసరం ఉందని తెలుపుతూ నివేదిక అందిస్తామని తెలిపారు. గాజుల మండ్యం షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ కొరకు సభ్యులు కోరగా వచ్చే నెల మొదటి వారంలో అక్కడి రైతులతో చర్చించి కో-ఆపరేటివ్ అధికారులతో కలిపి కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన అందరికీ పెన్షన్ల పంపిణీ జరగాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, గ్రామాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆస్తుల కల్పన, అనిమల్ షెల్టర్ ల ఏర్పాటు తదితర అంశాల అమలు జిల్లాలో బాగా ఉందని, బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే ఓపెన్ కేటగిరీ వారి నివాస ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యా శాఖ వారు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్, డిఎస్సీ ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల చేపట్టాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు, తదితర విద్యా సంబంధ అంశాలు పక్కాగా అమలు చేయాలని, విద్యార్థుల పాస్ పర్సంటేజ్ పెరిగేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునిసిపల్ కమిషనర్ తిరుపతి అమృత్ 1.ఓ, 2. ఓ, టిఎస్ సిసిఎల్, స్వాప్ ఎస్బిఎం స్వచ్ఛ భారత్ మిషన్ 5 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర ప్రాజెక్టుల వివరాలు తెలిపారు. జడ్పీ చైర్మన్ నెల్లూరు మాట్లాడుతూ వాకాడు, నాయుడుపేట, బీఎన్ కండ్రిగ మండలాల్లో అంగన్వాడీ అద్దె భవనాలలో ఉన్న వాటికి స్వంత భవనాలు నిర్మాణానికి జడ్పీ నిధులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగర పరిశుభ్రత... పచ్చదనం పెంపొందించడం మీ చేతుల్లోనే ఉంది

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో పారిశుధ్యం పెంపొందించి, పచ్చదనం పెంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని విధాల కృషి చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. బుధవారం స్థానిక కచ్చిపి ఆడిటోరియంలో స్వచ్ఛ దివాళి – శుభ దివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్యలు పాల్గొని పారిశుద్ధ





కార్మికులకు పిపిఈకిట్లు, రక్షణ కిట్లు పంపిణీ చేశారు. దీపావళి పండుగను నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుపతి పుణ్యక్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వారందరూ కూడా తిరుపతి నగరంలో పారిశుద్ధ్యన్ని పరిశీలిస్తూ ఉంటారని అన్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు చక్కగా పని చేస్తూనే తిరుపతి పవిత్రత పరిశుభ్రత బాగుంటాయన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సినబాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఐఓసీఎల్ కంపెనీతో తీపి కిట్లు పంపిణీ చేస్తున్నమన్నారు. మీకు అన్ని విధాలా సహకరిస్తామని మీరు నగరంలో పరిశుభ్రత, పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మనం అందరూ వసుధైక కుటుంబంగా పనిచేస్తేనే నగర శుభ్రంగా ఉంటుందన్నారు. ప్రతిరోజు పారిశుధ్య పనులు చేయడం ఒక ఛాలెంజ్ లాంటిది. దీన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రతి పారిశుధ్య కార్మికులకి అభినందనలన్నారు. మీ రక్షణ మా బాధ్యత అని మీరు ఆరోగ్యంగా ఉండటం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. ప్రతి సంవత్సరంలా కాకుండా ఈ సారి మీకు బట్టలు, నూనె తదితరాలతో పాటు ప్రత్యేకంగా పిపిఈ కిట్లు అందిస్తున్నామన్నారు. మీఅందరి ఆరోగ్యం కోసం సురేష్ కూడా చేస్తున్నామన్నారు. ఇప్పుడు పీఎం జీవన్ జ్యోతి, పీఎం జీవన సురక్ష, అటల్ పెన్షన్ వంటి ప్రత్యేక పథకాల ద్వారా మీకు ఆపద ఏర్పడినప్పుడు మీకు సహాయం చేయడం జరుగుతుందన్నారు. వృత్తిపరంగా మీకే సమస్యలు ఉన్న మీ హెల్త్ ఆఫీసర్ ఐనా, నన్ను కలసి తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధుబాబు, రమణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, హెూటల్ యాజమాన్యసంఘం నాయకులు అంజి, సత్య పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

### 1న జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి గుడిపాలకు రాక

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వెల్లడి

**గుడిపాల, మేనేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక చేపట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నవంబర్ 1న శుక్రవారం గుడిపాల మండల కేంద్రంలో ప్రారంభించనున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియా సమావేశంలో తెలిపారు. గుడిపాల ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి హాజరై ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభిస్తారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహిళలు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా దన్నుగా నిలవడంలో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తారని మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గురజాల తెలిపారు.

# జిల్లా ప్రజలందరికీ ప్రముఖుల దీపావళి పండుగ శుభాకాంక్షలు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్ తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని, దీపావళి పండుగ ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగ వేడుకలు జరుపుకోవాలని, కోరుకుంటున్నానన్నారు. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో సరికొత్త కాంతులను నింపాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగను జరుపు కోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని తెలిపారు.











## ఉచిత గ్యాస్ రీ-ఫిల్లింగ్ పొందుటకు
# 31మార్చి 2025 వరకు అవకాశం

**గ్యాస్ సబ్సిడీ నగదు 48 గం.లలో వినియోగదారుని బ్యాంక్ ఖాతాలకు చెల్లింపు**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సునీల్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్ర మాన్ని శ్రీకాకుళం నుండి ప్రారంభించ నుండగా చిత్తూరు జిల్లాలో జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి జిల్లా స్థాయిలో పంపిణీ కార్యక్రమాన్ని గుడిపాల మండలం జెడ్పి హైస్కూల్ నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. బుధవారం జిల్లాసచివాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ నవంబర్ 1నుండి ప్రారంభం



కానున్న "ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" అమలకు సంబంధించి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిపిఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ అనుసంధానం చేసుకున్న వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 31,2025 వరకు ఒక గ్యాస్ రీ ఫిల్లింగ్‌కు అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన చెందన వసరం లేదని, ఖాళీ సిలిండర్ ఉన్నప్పుడు 5 నెలల కాలంలో ఎప్పుడైనా గ్యాస్ సిలిండర్ రీ ఫిల్లింగ్ చేసుకోవచ్చన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివర్ సమయం లో బిల్లులో ఉన్న నగదును చెల్లించి సిలిండర్ పొందాలని, సిలిండర్ పొందిన రెండు దినములలో సబ్సిడీ నగదును వినియోగదారుని బ్యాంక్ ఖాతాకు జమ చేయబడునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఈ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్యాస్ ఏజెన్సీలు పౌరసరఫరాల శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు.జిల్లాలో మొత్తం 5,43,202 తెల్ల రేషన్ కార్డులు కలవని, జిల్లాలో ఇప్పటివరకు దీపం కనెక్షన్స్ 2,44,546 కలవని, ఉజ్వల్ కనెక్షన్స్ 12,268 కలవని, మొత్తం ఎల్పిజి కనెక్షన్స్ 5,80,297 కలవని,47 ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీలు జిల్లాలో ఉండగా, అందులో ఐఓసీ 27, బిపిసి 9, హెచ్‌పిసి 11 కలవన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ శంకరన్, డిఎం సివిల్ సప్లై బాలకృష్ణ, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నవంబర్ 1 నుండి స్కిల్ సెన్సస్

**పూర్తి సమాచారం అందించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జేసీ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోను, దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో మరియు స్కిల్ డెవలప్మెంట్ శాఖామాత్యులు నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రంలోని 15 నుండి 59 వయస్సు మధ్య గల వ్యక్తులకు సంబందించిన విధ్యా అర్హతలు, ఉద్యోగ అనుభవం మరియు వారి మేరుగైన ఉద్యోగ ఆసక్తులను సేకరించడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన బృహత్తర స్కిల్ సెన్సెస్ సర్వే. ఇప్పటికే గుంటూరు జిల్లా మంగళగిరి మరియు తాటికొండ నియోజక వర్గంలోని తుళ్ళూరు మండలం పరిధిలో స్కిల్ సెన్సెస్ సర్వేను పైలట్ ప్రాజెక్ట్ చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కాబోతున్న స్కిల్ సెన్సెస్ సర్వేలో భాగంగా బుధవారం కలెక్టర్ సూచనల మేరకు జాయింట్‌కలెక్టర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ స్కిల్ సెన్సెస్ సర్వే క్వాలిటీగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి జాగ్రత్తగా సర్వే చేయాలని ఏ చిన్న తప్పిదం జరగకుండా చూడాలని మన జిల్లా బెస్ట్ క్వాలిటీ సర్వే జరగాలని అందరికి తెలియ జేశారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండలం లోని ఎంపీడీవో ఆఫీసులో ఉన్న ఒక టెక్నికల్ అసిస్టెంట్, ఎంపీడీవో తరఫున సెక్రటేరియట్ లోని ఒక డిజిటల్ అసిస్టెంట్ మరియు ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ ఈ శిక్షణా కార్యక్రమానికి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి,




వెంకటరమణ, సుశీల దేవి, డిపిఓ జిల్లా జిఎస్డబ్ల్యు ఆఫీసర్, అలాగే గూడూరు,శ్రీ కాళహస్తి, సులూరుపేట డిఎల్డివోస్ విచ్చేసి వారి అమూల్యమైన సూచన, సలహాలు ఇవ్వడం జరిగింది. ఎన్ శ్యామ్మోహన్, రాయలసీమ పర్యవేక్షణ అధికారి, ఏపీ ఎస్ ఎస్‌డిసి, వెంకట్రావు, మాస్టర్ ట్రైనరు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,ఆర్. లోకనాథం సర్వే చేపట్టబోయె ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఎర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగింది. మంగళవారం కలెక్టర్ జిల్లాలో ఉన్న అందరూ గౌరవ ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, ఎంపీలకు, అలాగే జిల్లా అధి కారులకు, జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో స్కిల్ సెన్సస్ గురించి తెలపడం కూడా జరిగింది. అలాగే ఇన్చార్జి మంత్రి కూడా ముఖ్యమంత్రి తొలి 5 సంతకాల్లో భాగంగా స్కిల్ సెన్సెస్ ఫైలుపై సంతకం అంశం గురించి వివరించారు. స్కిల్ సెన్సెస్ సర్వేకు సంబందించి జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జిల్లా ఉపాధి కల్పన అధికారి మరియు స్కిల్ సెన్సస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్‌లు కో ఆర్డినేటర్స్ గాను మండల పరిదిలో పట్టణ ప్రాంతం మండ లాల్లో మున్సిపల్ కమీషనర్ నోడల్ ఆఫీ సర్గా వ్యవహరిస్తారు. క్షేత్ర స్థాయిలో సచివాలయాన్ని



యూనిట్ గా తీసుకుని సదరు సచివాలయ జనావాసాలను క్లస్టర్‌గా విభజించుకుని ఒక్కో క్లస్టర్ కి ఒక ఎన్యుమరేటర్‌ను నియమించుట ద్వారా సర్వే నిర్వహించబడుతుంది. ప్రతి ఎన్యుమరేటర్కు నిర్దిష్ట కుటుంబాలను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. ఈ మొత్తం సర్వే కార్యక్ర మాన్ని జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి ఆర్ లోకనాథం, నిరంతరం పర్యవేక్షిస్తారు. జిల్లాలో యువతలోనున్న నైపుణ్యాలను గుర్తించి వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో అందుబాటులో ఉన్న మానవ వనరులకు, పరిశ్రమలకు కావల్సిన అర్హత కలిగిన మానవ వనరులను మధ్య అంతర్యాన్ని తగ్గించే బ్రుహత్తర కార్యక్రమమే ఈ స్కిల్ సెన్సస్ సర్వే. ఈ సర్వే సందర్భంగా సంబందిత ప్రజల వద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించడ0 ద్వారా జిల్లాలోని నైపుణ్యాభివృద్ధిని కొనసాగించ డంలో ప్రజలందరు సహకరించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమానికి 33 మండలాల నుంచి ఒకొక్క మండలం నుంచి ముగ్గురు సిబ్బంది చొప్పున అలాగే మున్సిపాలిటీస్ 7 ఉన్నాయి అందులోంచి ముగ్గురు చొప్పున అలాగే ఏపీ ఎస్ ఎస్ డి సి, ఎంప్లాయిమెంట్ ఆఫీసు సిబ్బంది, సీడ్‌ఆఫ్ సిబ్బంది తరపున టోటల్గా 175 మంది సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు.

# అమ్ముదామంటే అడవి... కొందామంటే కొరవి..

**నిన్న మిల మిల-నేడు విలవిల... భారీగా పతనమైన పూల ధరలు**

**పూల రైతుల ఆశలు ఆవిరి... బహిరంగ మార్కెట్లో కిలో రూ.100లు**

**పూల ధరలతో బెంబేలెత్తుతున్న ప్రజలు**

**ఉసూరుమంటూ వెనుదిరిగిన పూల రైతులు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో అమ్ముదామంటే అడవి కొనదామంటే కొరవి అన్న చందంగా తయారైంది..పూల రైతుల బ్రతుకు..దీపావళి పండుగకు పూల ధరలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు వి.కోట మండలంలో అధికంగా పూల సాగు చేపట్టారు. రెండు రోజుల క్రితం కిలో బంతిపూలు 40,చామంతి పూలు 100 రూపాయల వరకు ధర పలికాయి.పండుగ సీజన్ కావడంతో ధరలు పెరుగుతాయని పూల రైతులు ఆశపడ్డారు.పండుగ ముందు రోజు పూల కోతలు చేపడితే అధిక ధర పలుకుతుందని ఆశపడ్డారు.పూల కోత కోశారు.మార్కెట్ కు తరలించారు.వారి ఆశలు అడియాశలు అయ్యాయి.బంతిపూలు కిలో పది రూపాయల నుంచి 30 రూపాయల లోపే దరపలికాయి.40 కిలోల చామంతి పూల బస్తా 150 నుండి 300 రూపాయల వరకు పలికింది.కనీసం కూలీల కూత ఖర్చు రాలేదు.రవాణా ఖర్చుల సైతం చేతి నుంచి ఇచ్చుకోవాల్సిన





దుస్థితి ఏర్పడిందని పూల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా పండగలో మంచి ధరలు పలుకుతాయన్న ఆశతో పూల సాగు చేపట్టారు. అయితే ఇందుకు విరుద్ధంగా పూలదరులు భారీగా పతనమ వడం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. చేసేదేమీ లేక మార్కెట్లో కుప్ప పోసి వెనుదుర్గాల్సిన దుస్థితి దాపరించిందని రైతులు వాపోతున్నారు.పెట్టిన పెట్టుబడుల దక్కక అప్పులు పాలు అవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెట్ నుండి పూల రైతులు ఉసురుమంటూ వెను తిరుగుతున్నారు. మరోవైపు రైతుల వద్ద అతి తక్కువకే కొనుగోలు చేసిన వ్యాపారులు బహిరంగ మార్కెట్లో కిలో 100 నుండి 150 రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతు తప్ప దళారులు,వ్యాపారులు లాభపడుతున్నారు. ప్రజలు పూల ధరలకు బెంబేలెత్తుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అధిక మొత్తం చెల్లించి పూలు కొనుగోలు చేస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. రైతుల వద్ద బస్తా 150 కొనుగోలు చేసి కిలో వంద రూపాయలకు విక్రయిస్తూ దళారులు జేబులు నింపుకుంటున్నారు.పూల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన ఉద్యాన,మార్కెటింగ్ శాఖలు పట్టించు కోలేదు. పూల దిగుబడి అంచనాలను మార్కెటింగ్ శాఖ కాందిం చాల్సిన ఉద్యాన శాఖ అధికారి దానిపై ఉసెత్తలేదు.దీంతో వ్యాపారులు, దళారులు బాగుపడుతున్నారు.రైతులు అప్పులు పాలవు తున్నారు. పూల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా అధికారుల స్పందించి ధ్యాన పంట గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో
# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో అక్టోబరు 31వ తేదీ దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. ఉదయం 7 నుండి 10



గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, సీకాయ, నామం, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారు చేసిన సుగంధ ద్రవ్యాన్ని గర్భాలయ గోడలకు పూశారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, వీజీవో శ్రీమతి సదాలక్ష్మీ, ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ సోమ శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పరదాలు విరాళం....** తిరుపతికి చెందిన మణి అనే భక్తుడు కోదండరామ స్వామి ఆలయానికి రెండు పరదాలు, ఒక కురాళం విరాళంగా అందించారు.

**అక్టోబర్ 31న దీపావళి ఆస్థానం...** కోదండరామాలయంలో దీపావళి సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ గురువారం రాత్రి 7 గంటలకు తిరుపతి శ్రీగోవిందరాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పిస్తారు. అనంతరం ఆలయంలో దీపావళి ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమావాస్యనాడు ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకం, హనుమంత వాహనసేవలను టీటీడీ రద్దు చేసింది.

## పార్టీ సభ్యత్వ నమోదులో కొత్త ఒరవడి సృష్టించాలి

**ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్**

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తీసుకునేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఉన్నారని నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం గూడూరు పారట్‌ఈ కార్యాలయంలో నిర్వహించిన చిల్లకూరు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, క్లస్టర్, బూత్ నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నలుగురిలో ముగ్గురికి సభ్యత్వం ఉండేలా నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే ఒనగూరే ప్రత్యేక ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. గూడూరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇతర నియోజకవర్గాలకు మార్గదర్శకంగా ఉండేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.



## మద్యం దుకాణాలు నిబంధనలు పాటించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మద్యం దుకాణ విక్రేతలు ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయాలు సాగించాలని అబ్కారి శాఖ ప్రాంతీయ నిలయాధికారి కరీమబేగం పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం అబ్కారి శాఖ కార్యాలయంలో గూడూరు పురపాలక సంఘం, చిల్లకూరు మండలాల పరిధిలోని 19 దుకాణాల లీజు దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం దుకాణాల నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వ నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయాలన్నారు. దుకాణాలు మినహా మరెక్కడా మద్యం విక్రయాలు చేయకూడదని తెలిపారు. గొలుసు దుకాణాలు నిర్వహిస్తే గొలుసు దుకాణ నిర్వాహకుడితోపాటు మద్యం విక్రయించిన దుకాణంపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మొదటి సారి హెచ్చరిక ఉంటుందని రెండవ సారి గొలుసు దుకాణాలకు విక్రయాలు చేసినట్లు నిర్ధారణ అయితే లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు మేరకు సహకారం అందించాలని కోరారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, కుమార్తె బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ స్వాగతం పలికి ప్రత్యేక రాహు-కేతు పూజ అనంతరం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి గీతారెడ్డి కుటుంబ సభ్యులను దేవస్థానం కార్యనిర్వహణాధికారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎస్.ఎస్ చంద్రశేఖర్ ఆజాద్. దేవస్థానం ఏఈఓ సతీష్ మాలిక్. టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్. ఏపీఆర్ఓ రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫారెస్ట్ ఉద్యోగి వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తొట్టంబేడు మండలం బసవయ్యపాలెం యానాది కాలనీకి చెంది న ఫారెస్ట్ వాచర్ వెంకటేష్ కుటుంబానికి పోలీస్. ఫారెస్ట్ శాఖాధికారులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. వెంకటేష్ మృతికి కారణమైన గ్యాస్ లారీ ఓనర్ చేత రూ. 50వేలు మొత్తాన్ని డిడి రూపంలో ఆయన భార్య పద్మకు డిఎస్పి కార్యాలయంలో అందించారు. వెంకటేష్ కు ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం కూడా త్వరలోనే అందజేస్తామని డిఎస్పి నరసింహ మూర్తి. డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామకృష్ణ హామీ ఇచ్చారు. సిఐలు గోపి. వెంకటేశులు. రవి నాయక్. తిమ్మయ్య పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో రాణించిన జట్టుకు ప్రోత్సాహక బహుమతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో అండర్ 17 ఎస్జీఎఫ్ బాలబాలికల కబడ్డీ పోటీలను రాయచోటిలో నిర్వహించిన విషయం విధితమే. ఇందులో చిత్తూరు జిల్లా బాలికల జట్టు విజయం సాధించినది. మండల టిడిపి అధ్యక్షులు రమేష్ రెడ్డి క్రీడాకారులందరికీ పసందైన విందును ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన 25వేల రూపాయలతో పాటు తన సొంత నిధులు 10000 రూపాయలను క్రీడాకార లకు ప్రోత్సాహక బహుమతిగా ప్రధానం చేశారు. వీరి విజయానికి ప్రధాన కారణం రమేష్ రెడ్డి సహకారం వల్లనే ఇదంతా సాధ్యమైనదని చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో క్యాంప్ నిర్వ హించడానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, అర్జున్, మని సింగ్, ప్రభాకర్, ఉపాధ్యాయులు మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.



## శాంతియుతంగా సర్వసభ్య సమావేశం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం శాంతియుత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమం మండల పరిషత్ అధ్యక్షులు గాజుల రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి ఆధ్వర్యంలో శాంతియుతంగా జరిగినది. ఈ సందర్భముగా గాజుల రామ్మూర్తి మాట్లాడుతూ ఏవైనా పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో ఉంటే వెంటనే చేయించుకోవాలని సర్పంచులు, యం.పి.టీసిలు దగ్గరుండి ప్రజలకు తెలియజేయాలని మంచినీటి కొరత లేకుండా చూడాలని, హౌసింగ్‌కు సంబంధించి ఏవైనా బిల్లులు పెండింగ్ ఉంటే వెంటనే చెల్లించాలని, అలాగే ఇంక నూ నిర్మాణాలు చేపట్టని ఇంటి వారితో చర్చించి త్వరితగతిన పూర్తి చేయాలని,న పాఠశాలలకు సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని, ప్రస్తుత ప్రభుత్వం పిల్లల బంగారు భవిష్యత్తుకు అపార్ ఐడి కోసం కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ -వన్ స్టూడెంట్ ఐడి ఏర్పాటుకు అపార్ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ కోసం జనన ధృవీకరణ పత్రంలో గల పేరు, ఆధార్‌లో గల పేరు ఇంటిపేరుతో సహ ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమంలో మెనూలో స్వల్ప మార్పులు తీసుకొని వస్తున్నారని, గతంలో అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రస్తుతం తల్లికి వందనంగా రూపాంతరం చేశారని, కావున వీటి కోసం త్వరలో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు మండల విద్యాశాఖాధి కారి తెలియజేశారు. గ్రామాలలో నీటి యద్దడి రాకుండా చూడాలని, రైతుభరోసా కేంద్రాల ద్వారా సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని, పి.యం.కిషాన్ కోసం ఈకేవైసి సమస్య ఉన్న రైతులు సి.యస్.సి సెంటర్లలో సమస్యను రెక్టిఫై చేసుకోవాలన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ప్రతి అంగన్ వాడి సెంటర్, పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. పాడి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీ హోల్డ్ భూములపై సమగ్ర విచారణ జరుగుతుందని, మన మండలంలో దాదాపుగా ఆరు వేల ఎకరాలు అసైన్మెంట్ నుండి సెటిల్మెంట్ అవుతుందన్నారు. వెలుగు అధికారులు మాట్లాడుతూ మన మండలంలో 38 గ్రామ సమాఖ్యాలు ఉన్నాయని,త్వరలో అక్షరాస్యత సర్వే నిర్వహించి,10-12 మందికి ఒక వాలంటీర్ ను ఏర్పాటుచేసి నైట్ స్కూల్ నడపడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి దామోదర్ రాజు మాట్లాడుతూ ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని, కావున ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, యం.పి.టి.సిలు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజల అందరి జీవితాల్లో సంతోషాల వెలుగులు నిండాలి: ఎమ్మెల్యే

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలందరికీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్యా యాల అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి నవ్యాంధ్ర సృష్టికర్త విజన్ కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. ప్రజల నమ్మ కాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పాలన సాగిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, పల్లెలను అభివృద్ధి బాటలోకి నడిపించేలా ప్రజా పాలన సాగిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, రాష్ట్రాన్ని ఐటి రంగంలో మేటిగా నిలబెట్టడానికి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్ గారికి దీపావళి శుభాకాంక్షలు. మహాలక్ష్మి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ముఖ్యమంత్రి విజన్‌స్ఫూర్తితో చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాట పట్టించడానికి నావంతుగా నిరంతరం శ్రమిస్తున్నాను. చిత్తూరు నియోజకవర్గ ప్రజానీకానికి.. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు, నాయకులకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు, అధికార యంత్రాంగానికి దీపావళి శుభాకాంక్షలు. ఈ దీపావళి పర్వదినంలో మీ కుటుంబాల్లో సంతోషాల వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునానన్నారు.



## జాతీయ స్థాయిలో ఎంపికపై హర్షం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

ప్రముఖ పారిశ్రామికవేత్త క్రీడాకారుల క్యాంపు నిర్వహించడానికి సహకరించిన దాత కేసి నవీన్ బాబు మరియు వారి ధర్మపత్ని మోనికా బాలికల జట్టును అభినందించారు. జాతీయస్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందదాయకమని జాతీయ స్థాయిలో బాగా మీరు రాణించాలని ఆకాంక్షించారు. వీరికి కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్స్ అందజేస్తామని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి వీరి దాతృత్వం మరువలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.ఈ.టి. రాజేంద్ర మురళి ఈశ్వర్ సుధాకర్ పాల్గొన్నారు.




## పుష్పిత్ స్టీల్‌లో వలస కార్మికుడి ఆత్మహత్య

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం పుష్పిత్ స్టిల్ పరిశ్రమలో పని చేస్తున్న ఓ వలస కార్మికుడు బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి పోతే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రామ్‌పూర్ జిల్లా జీవైకే కరీం గ్రామానికి చెందిన రాహుల్ అక్టోబర్ 5వతేదీన ఏర్పేడు సమీపంలో ఉన్న పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో ఒప్పంద వలస కార్మికుడిగా విధుల్లో చేరాడు. శ్రీకాళహస్తి రూరల్ మండలం కొల్లఫారం వద్ద తన సోదరుడుతో కలిసి రూమ్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం గదిలోని ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తోటి కార్మికులు రాహుల్(23)ను చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే రాహుల్ మృతి పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేమ విఫలం కావడంతో అలా చేసుకున్నాడని కొందరు, పని ఒత్తిడి తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడంటూ ఇంకొందరు చెప్పుకొస్తున్నారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించడంతో పాటు, మృతదేహం సకాలంలో స్వగ్రామానికి చేరేలా పరిశ్రమ యాజమాన్యం ఏర్పాట్లు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య డిమాండ్ చేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సతీమణి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి గీత దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## శ్రీరామ మందిరానికి తిరుపతి ఎంపీ విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రామానుజ పల్లి శ్రీరామ మందిరానికి తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి పదివేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ నాయకులు రమణయ్య యాదవ్. పరమాలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి వర్సిటీ వాలంటీర్స్ రక్తదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరుచుకొని మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రక్తదానం చేశారు. అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు పురస్కరుచుకొని మంగళవారం తిరుచానూరు రాహల్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అనంతరం పోలీస్ అధికారుల నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎ.చందులాల్, సివిల్ అసిస్టెంట్ సర్జన్, బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ డా.ఠాగూర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 7 ప్రోగ్రాం ఆఫీసర్ డా.మేరీ సుజాత, డా.జగన్మోహన్ పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహా విద్యాసంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకొని విద్యార్థిని విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి స్వీటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, ధనుంజయ రెడ్డి, పురుషోత్తం, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ప్రభావతి తనిఖీ నిర్వహించారు. ఆమె కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉన్న రోగులు ఎన్ని మంది వస్తారు అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపీ, ల్యాబ్, మందులు ఏ విధంగా సరఫరా చేస్తున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏవో సందీప్, వైద్య సిబ్బంది ఆనందమూర్తి, గోపీనాథ్, శృతి, కీర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీడీవో ఆఫీసులో ఘర్షణ నెలకొంది

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం సుమారు 11 గంటలకి కొత్తపట్నం పంచాయతీకి సంబంధించిన సర్పంచి మరియు ఉపసర్పంచి ఉప్పల ప్రసాద్‌గౌడ్ వచ్చారు ఉప్పల ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కొత్తపట్నం పంచాయతీలో గత రెండు రోజులు నుంచి ఉపాధి హామీ పథకం నిలిపివేశారని కోట ఎంపీడీవోకి తెలిపారు ఎంపీడీవో విచారించి చెప్తామని చెప్పగా ఉప్పల ప్రసాద్ గౌడ్ ఏపీఓ నిలిపివేయమని చెప్పారని చెప్పారు ఏపీఓ విచారించగా ఏపీఓ ఏమని తెలిపారు అంటే కొత్తపట్నం పంచాయతీలో ఉపాధి హామీ పథకం చేసే దగ్గర రెండు అడుగులు నీళ్లు ఉన్నాయని అందువల్ల నిలిపివేసామని తెలిపారు.



## తుడాలో ఘనంగా ఆయుధపూజ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య వాహనాలకు పూజలు నిర్వహించారు. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ ఈ దీపావళి వేళ అందరి కుటుంబాల్లో వెలుగులు నిండలాని, అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో తుడా సెక్రటరీ వెంకటనారాయణ, ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్రయ్య, ఎల్ఏఓ. సుజన, ఏ.ఏ.ఓ.సుగుణ, పి.ఓ దేవికుమారి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## నా భర్తకు ప్రాణ భిక్షపెట్టండి.. ఓ మహిళ వేడుకోలు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కాలేయ వ్యాధి బారినపడి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్తకు ప్రాణబిక్ష పెట్టి తమ కుటుంబాన్ని కాపాడాలని దాతలకు అన్నమయ్య జిల్లా,కలకడ మండలం, గుడిబండ,తెట్టు గ్రామానికి చెందిన అశ్విని అనే మహిళ దాతలను వేడుకున్నారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆమె తన ఇద్దరు పసిబిడ్డలతో కలిసి మాట్లాడుతూ..తన భర్త కిల్లా రెడ్డి శేఖర్ (33) ఉన్నత విద్యావంతుడని,సామాజిక కార్యకర్తగా ఉంటూ ఎన్నో ఉద్యమాలు ప్రజల కోసం చేసి పోరాడిన వ్యక్తి అని తెలిపారు.విధి తన భర్త పై చిన్నచూపు చూడటంతో కాలేయ వ్యాధి బారినపడి తీవ్ర అనారోగ్యానికి గురై ప్రస్తుతం చావు అంచుల్లో ఉన్నాడని కన్నీటి పర్యంతమయ్యారు.చెన్నై గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఇప్పటికే ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు.అక్కడి వైద్యులు కాలేయ మార్పిడి చేస్తే కానీ తన భర్త బ్రతకడని,దానికోసం 50 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగిందన్నారు.గిరిజనులమైన తాము అంత పెద్ద మొత్తం ఖర్చు పెట్టే స్తోమత లేదు.కావున మనసున్న దాతలు తన భర్త ప్రాణం కాపాడడం కోసం ముందుకొచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. తాము తన భర్త సంపాదనపై ఆధారపడి బతికేవారమని, ఆయన లేకుంటే 3, 6 సంవత్సరాల వయసున్న చిన్న బిడ్డలతో తాను బతకడం కష్టమని బాధపడ్డారు. తన కన్నీటి గాథ తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,చిరంజీవిలు తన భర్తను కాపాడాలని రెండు చేతులతో ప్రాధేయపడ్డారు.దాతలు ఎవరైనా ముందుకొచ్చి సహాయం చేయదలిస్తే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మదనపల్లి బ్రాంచ్, అకౌంట్ నెంబర్ 36922652056, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్బిఐఎన్ 0012727కు గాని, 9553173351 నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపవచ్చని కోరారు.




## వక్తృత్వపు పోటీల్లో కానిస్టేబుల్‌కు మొదటి స్థానం



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసులకు, పోలీసుల పిల్లలు విద్యార్థులకు జరిగిన వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ స్థాయి వరకు జరిగిన వక్తృత్వపు పోటీల్లో కాణిపాకం కానిస్టేబుల్ హరీష్ మొదటి స్థానాన్ని సాధించారు. గడిచిన 8 సంవత్సరాలలో హరీష్ ఇప్పటి వరకు 3సార్లు మొదటి స్థానం, 3 సార్లు రెండవ స్థానం, ఒకసారి మూడవ స్థానం మొత్తం 7 సార్లు విజేతగా నిలిచారు. జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో విజేతగా నిలిచిన కానిస్టేబుల్ హరీష్ ను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తోపాటు జిల్లా పోలీసు సంఘ అధ్యక్షులు పోలీస్‌శాఖ అధికారులు అభినందించారు. హరీష్ కేవలం పోటీల్లోనే కాకుండా వృత్తిపరంగా కూడా సమస్యలతో స్టేషన్కు వచ్చే వారికి తన వంతు సేవా కార్యక్రమాలను అందిస్తున్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలును ఆదర్శంగా తీసుకొని తన శక్తి వంచన లేకుండా తనకు కేటాయించిన విధులను చేస్తున్నారని, పోటీలో మొదటి స్థానంలో నిలిచిన హరీష్ చెబుతున్నారు.

## తాటిపర్తి హిమజ, తన్విలకు నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఏంపేడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి మనవరాలు తాటిపర్తి హిమజా రెడ్డి. తాటిపర్తి తన్వీ శ్రీ నేషనల్ టెన్నిస్ స్కూల్ గేమ్స్ కి అర్హత సాధించారు. తాటిపర్తి హిమజా రెడ్ అండర్-19 కేటగిరీలో బంగారు పతకం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. తాటిపర్తి తన్వీ శ్రీ అండర్-17 కేటగిరీ కాంస్య పతకం సాధించి జాతీయ టెన్నిస్ స్కూల్ గేమ్స్ కి అర్హత అయింది. డిసెంబర్ 9న జార్ఖండ్ రాష్ట్రంలో జరుగుతుంది. కోచ్ పిజి రాజు దగ్గర కోచింగ్ తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి భార్య రిషితరెడ్డి ఇద్దరినీ అభినందించారు.




## తెలుగుగంగ రైతులకు వరం

### గంగనీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుగంగ రైతులకు వరం లాంటిదని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ అన్నారు. మండలంలోని పునబాక గ్రామం నందు స్థానిక టీడీపీ నాయకులు తాళ్లయుగంధర్‌గౌడ్ ఆధ్వర్యంలో జలహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్‌శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. గంగ నీటికి ప్రత్యేక పూజలు చేసి జలహారతి చేపట్టి గంగ నీటిని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పుడున్న రైతులు వర్షాలు పడక నార్లు కూడ ఎవరు వేయలేదని ఇలా ఉన్న తరుణంలో ఈ విషయం సీయం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తెలుగు గంగ నీటిని విడుదల చేయడం హర్షదాయకమన్నారు. తెలుగుగంగ ద్వారా సమృద్ధిగా జలాశయలు నీరు ఉండడంతో సాగునీటికి, తాగునీటికి కొరత ఉండదన్నారు. రైతులు తెలుగుగంగ నీటిని వాడుకొని పంటలు పండించుకోవాలన్నారు. గంగనీటిని విడుదల చేయడంతో రైతులు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ఎంపిడిఓ ప్రమీల రాణి, జనవరుల శాఖ ఈ ఈ రాధ కృష్ణమూర్తి, డిఈ రాజశేఖర్, ఏఈ వెంకటేష్, నాయుడుపేట మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణా రెడ్డి, స్వర్ణముఖి ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు,టీడీపీ నాయకులు కాటూరు గోపాల్ రెడ్డి,మల్లి రెడ్డి, మస్తాన్ రెడ్డి, దువ్వూరు రాకేష్ రెడ్డి, సిద్దలయ్య నాయుడు, కెవి నాయుడు, పసుపులేటి రవికుమార్, శేఖర్ నాయుడు, మురళినాయుడు, నూతలపాటి ప్రసాద్‌నాయుడు, వేలూరి హరి నాయుడు, పునభాక పోలయ్య, యాగనిబెన్నీ నాయకులు వెంకటేశ్వర్లు, పాలచురు సుబ్బ రామయ్య, పాలచురు నరేంద్ర యాదవ్ రాపూరు పరుశరామ్ పాల్గొన్నారు.












# రక్తదానం ప్రాణదానంతో సమానం

**రక్తదాతల నుండి 765 యూనిట్ల రక్తం సేకరణ..**

**ప్రభుత్వ ఆసుపత్రులకు వితరణ**

**రక్తదాతలను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు 2024 పురస్కరించుకుని బుధవారం తిరుచానూరు రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ శాఖ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు



మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు - 2024 సందర్భంగా అమరవీరుల త్యాగాలను, విశిష్ట సేవలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ ఈరోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజలను భాగస్వామ్యంలోని చేస్తూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి, చంద్రగిరి, తిరుమల, రేణిగుంట, పుత్తూరు సబ్ డివిజన్ల పరిధిలోని పోలీసులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, డ్రైవర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేశారన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, రుయా ఆసుపత్రి, స్విమ్స్ ఆసుపత్రి, ఎన్టీఆర్ ట్రస్ట్ వారికి అందజేస్తున్నామన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని.. రోడ్డు ప్రమాదాలు, మేజర్ సర్జరీలు వంటి అత్యవసర సమయాలలో ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని బాధితులకు అందించి ఎంతోమంది ప్రాణాలను నిలిపే అవకాశం ఉంటుందన్నారు. ఈ రోజు జిల్లా హెడ్ క్వార్టర్ నందు 509 మంది రక్త దాతలు, అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ల యందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో 156 మంది ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొత్తం 765 యూనిట్ల రక్తాన్ని దానం చేశారన్నారు. నిజ జీవితంలో పోలీస్ వారు నిరంతరము శ్రమతో కూడిన విధులను నిర్వర్తిస్తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా పోలీసువారికి సహకరించాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీసులకు, ప్రజలకు, విద్యార్థులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రక్తదాతలను అభినందిస్తూ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ప్రశంసా పత్రాలను అందజేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలు మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యంలో మేము భాగస్వాములు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అహర్నిశలు సమాజ భద్రతే ధ్యేయంగా పనిచేసి అమరులైన పోలీసులను ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ, సమాజంలో




అవసరమైన రోగులకు సకాలంలో రక్తాన్ని అందించాలనే సదుద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ శాఖకు, తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు సందర్భంగా అమరులైన పోలీసులు అందరికీ మొదటగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. అమరులైన వారి త్యాగ నిరతికి నిదర్శ నంగా సమాజంలో ఒక మనిషి ఇంకో మనిషికి రక్తదానం చేయడం వలన ప్రాణదానం చేయవ చ్చుననే శుభసంకల్పంతో ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేశారు. వారు సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించడం పేద ప్రజలకు ఒక గొప్ప వరమనే భావించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి రోగుల తరఫున పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహర చారి శాంతిభద్రతలు, నాగభూషణ రావు నేర విభాగం, శ్రీనివాస రావు సాయుధ దళం, డిఎస్పీలు గిరిధర ఎస్బి, వెంకటనారాయణ తిరుపతి, ప్రసాద్ చంద్రగిరి, రేణి గుంట, పుత్తూరు, శ్రీలత మహిళా పోలీస్ స్టేషన్, చిరంజీవి ఏఆర్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ప్రజలు, వివిధ కళాశాలల విద్యార్థులు, జిల్లాపోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు, సభ్యులు పాల్గొన్నారు.







## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116